క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో పాల్గొన్న పలువురు ఉభయదాతలు

దాబాగార్డెన్స్: నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువు రు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

13న సహస్ర తులసిపూజ

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 13న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో రమేష్‌నాయుడు తెలిపారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్

కంచరపాలెం: జ్ఞానాపురం బాబూకాలనీలో నివసిస్తున్న పెంకి బోజమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. స్పందించిన వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ మంగళవారం దహన ఖర్చుల నిమిత్తం ఆమె భర్త చిన్నారావుకు రూ.3 వేల నగదు అందించారు. ప్రభుత్వం నుంచి రావలసిన బీమా నగదు త్వరగా అందేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వెళంగిణీరావు, కుమార్, అరసాడ లక్ష్మి రంజనమ్మ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌కు పది బారికేడ్ల వితరణ



కేజీహెచ్‌కు అందజేసిన బారికేడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

మహారాణిపేట : కేజీహెచ్‌కు కళా ఆస్పత్రి యాజమాన్యం పది ట్రాఫిక్ బారికేడ్లను విరాళంగా అందజేసింది. ఆసుపత్రిలోని రద్దీ ప్రాంతాల్లో ఈ బారికేడ్లను ఉపయోగించుకోవాలని కళా ఆస్పత్రి అధినేత డాక్టర్ పీవీ రమణమూర్తి అందజేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణమూర్తిని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ అభినందించారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన



ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న ముస్లింలు

అల్లిపురం: ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం లక్ష్మీటాకీస్ వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజల నుంచి సమస్యలు, వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యేను ముస్లింలు సత్కరించారు. కార్యక్రమంలో కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్టీ బెహరా వెంకటరత్నం, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలసత్వం



పూర్తిస్థాయిలో చెత్త తీసుకెళ్లని క్లోజ్డ్ కాంపెక్టర్లు



కెమెరాలు లేని జీవీఎంసీ కాటా

- చెత్త తరలింపులో అవకతవకలు
- టౌన్ కొత్తరోడ్డు డంపింగ్ యార్డులో పేరుకుపోతున్న నిల్వలు
- తడి–పొడి చెత్త వేరు చేయని వైనం
- కంప్యూటర్ యుగంలో కూడా చేతి రాతలతోనే రికార్డుల నిర్వహణ
- దుర్వాసనతో విలవిల్లాడుతున్న పాతనగరవాసులు



యార్డులో మిగిలిపోయిన చెత్త

జగదాంబ: జీవీఎంసీ డంపింగ్ యార్డులో పర్యవేక్షణ లేక అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 35వ వార్డు టౌన్ కొత్తరోడ్డులో ఒక డంపింగ్ యార్డు ఉంది. జోన్–4తో పాటు 3, 5 జోన్లలో సేకరించిన చెత్త కూడా ఇక్కడికి వస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే జీవీఎంసీ వాహనాలు తీసుకొచ్చే చెత్తతో పాటు కొన్ని ప్రైవేటు వాహనాలు తీసుకొచ్చే చెత్త కూడా ఈ యార్డుకు వస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి జీవీఎంసీ వాహనాలు మాత్రమే యార్డుల్లో చెత్త వేయాల్సి ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా జీవీఎంసీకి సంబంధం లేని చెత్త కూడా ఇక్కడికి తరలింపబడుతున్నట్లు తెలుస్తోంది.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం

జీవీఎంసీ యార్డుకు ఒక్కో క్లాప్ వాహనం ద్వారా 600 నుంచి 7000 కేజీల వరకు చెత్త తరలించవచ్చు. అలాగే టారస్లు, టిప్పర్ల ద్వారా 7 నుంచి 10 టన్నుల వరకు చెత్త వస్తుంటుంది. ఇలా వచ్చిన చెత్త మొత్తం కలిపి రోజుకు 200 టన్నుల వరకు ఉంటుంది. ఇలా డంపింగ్ యార్డులో చేరిన మొత్తం చెత్తను కాపులుప్పాడ యార్డుకు తరలించాల్సి ఉంటుంది. కాని సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రోజుకు 110 టన్నుల చెత్త మాత్రమే కాపులుప్పాడ యార్డుకు చేరుతోంది. మిగిలిన 80–90 టన్నుల చెత్తను యార్డులోను వదిలేస్తున్నారు. రికార్డుల్లో మాత్రం అంతా సవ్యంగా జరుగుతున్నట్లే చూపిస్తున్నారు. దీని వల్ల ఆయిల్ ఖర్చు, నగదు ఖర్చు వివరాలు తెలియడంలేదు.

బయట ప్రచారం ఒకటి.. లోపల జరుగుతున్నది ఒకటి..

జీవీఎంసీ తడి–పొడి, ప్రమాదకర చెత్తను వేరు చేయాలని చెబుతోంది. అయితే యార్డులో మాత్రం అలా జరగడంలేదు. ఎలా వచ్చిన చెత్త అలా యార్డులో వేసి వదిలేస్తున్నారు. దీని వలన కాపులుప్పాడు జిందాల్ యూనిట్‌కు వెళ్లాల్సిన తడిచెత్త పూర్తిస్థాయిలో వెళ్లడంలేదు. పొడి చెత్త కూడా మెకానిక్ సెక్షన్ల పర్యవేక్షణ లోపం కారణంగా యార్డులోనే నిలిచిపోతుంది. నిత్యం జీరో బ్యాలెన్స్‌లో ఉండాల్సిన చెత్త రోజుకు 80 టన్నుల వరకు మిగిలిపోతుంది. ఈ చెత్త దుర్వాసన వలనే పాతనగర వాసులు వ్యాధుల బారిన పడుతున్నారని క్లోజ్డ్ కాంపక్ట్ సిస్టం తీసుకువచ్చారు. కానీ అధికారుల నిర్లక్ష్యం వలన మళ్లీ పాతనగర వాసులను చెత్త, దుర్వాసన సమస్య ఇక్కట్లపాలు చేస్తోంది.

పని చేయని సీసీ కెమెరాలు..

జీవీఎంసీ డంపింగ్ యార్డులో సీసీ కెమెరాలున్నా కొందరు సిబ్బంది వాటిని పనికి రాకుండా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చెత్త సేకరణ, తరలింపు వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని గత కమిషనర్లు వాటిని పెట్టించినా రెండో రోజుకే అవి మరమ్మతులకు గురికావడం పరిపాటిగా మారిపోయిందని చెబుతున్నారు. దీని వలన యార్డుకు ఎంత చెత్త వస్తుంది.. ఎంత వెళ్తుందనేది స్పష్టంగా తెలియరావడం లేదు. దీంతో మెకానికల్ సెక్షన్ అధికారులు చెప్పిందే వేదం అన్నట్టుంది.

పరిశీలిస్తాం..



యార్డు నుండి పూర్తిస్థాయిలో చెత్త ఎందుకు తరలించడం లేదో పరిశీలిస్తాం. అలాగే రికార్డులను కూడా తనిఖీ చేస్తాం. యార్డుకు వచ్చే చెత్త.. తిరిగి బయటికి వెళ్లే చెత్తకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం.

– కె. శివప్రసాద్, జెడ్సీ, జోన్–4.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన



లబ్ధిదారు ఇంట్లో కూర్చుని వారికి అందిన పథకాలను తెలుసుకుంటున్న వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే వాసుపల్లి, జాన్‌వెస్లీ, తోట పద్మావతి

- 2024లో జగన్‌నే సీఎంను చేసుకుందాం
- ఉమ్మడి విశాఖ జిల్లాల ఇన్‌చార్జి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



లబ్ధిదారు ఇంటి గోడపై జగన్ స్టిక్కర్ అతికిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరులు

అల్లిపురం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఉమ్మడి విశాఖ జిల్లాల కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ×జగనే మా భవిష్యత్తు÷కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ఆయన అచ్చియ్యమ్మపేట జంక్షన్‌లో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రజాపక్షపాతి అని కొనియాడారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. అనంతరం కేరళ వాయిద్యాలు, తప్పిటగుళ్లతో గడప గడపకు జగనే మా భవిష్యత్ కార్యక్రమాన్ని కొబ్బరితోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, మహిళా కో ఆర్డినేటర్ గరికిన గౌరి, ద్రోణంరాజు శ్రీవత్సవ్, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, కోడిగుడ్ల శ్రీధర్, కోడూరు అప్పలరత్నం, ఉరికూటి నారాయణరావు, చెన్నా జానకిరామ్, వార్డు అధ్యక్షుడు, 34వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఐదో రోజూ.. అదే జోరు

కొనసాగుతున్న 'మా నమ్మకం నువ్వే జగన్'



37వ వార్డులో సీఎం స్టిక్కర్‌కు క్షీరాభిషేకం చేస్తున్న పెద్దాయన



29వ వార్డులో ఓ ఇంటి వద్ద జగన్ స్టిక్కర్ అంటిస్తున్న కార్పొరేటర్ నారాయణరావు



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



31వ వార్డులో మహిళకు కరపత్రం అందజేస్తున్న దొడ్డి బాపూ ఆనంద్

దాబాగార్డెన్స్: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం మంగళవారం ఐదవ రోజుకి చేరుకుంది. నియోజకవర్గ పరిధి పలు వార్డుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి గోడలకు స్టిక్కర్లు అంటించారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు వివరిస్తూ 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఎన్నుకోవాలని అభ్యర్థించారు. 37వ వార్డులో వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ నేతృత్వంలో 189 సచివాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఓ ఇంటి వద్ద అంటించిన స్టిక్కర్‌కు ఓ పెద్దాయన క్షీరాభిషేకం చేసి ముఖ్యమంత్రిని కొనియాడారు. కార్యక్రమంలో కన్వీనర్లు చెన్నా శైలజా జానకీరామ్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రెయ్యి డేవిడ్‌రాజు, ఆకుల యేసు, వెంకటలక్ష్మి, నిమ్మకాయల ఆదిలక్ష్మి, కాసారపు వాసు, వార్డు కన్వీనర్లు దైవకుమార్, రమణ, ఆనంద్, శేఖర్, రోజా, రమణి, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు. 29 వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు నేతృత్వంలో వార్డు పరిధి సూర్యానగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్లు, వార్డు నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. 31వ వార్డులో ఆ వార్డు నాయకుడు దొడ్డి బాపూ ఆనంద్ నేతృత్వంలో వార్డు పరిధి భీమ్‌నగర్, ద్వారకాబజార్ సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ కర్రి ధనలక్ష్మి, పిలక మోహన్, గృహసారథులు వాసుపల్లి ధనరాజ్, బబ్లూ, కిషోర్, సారిక తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

అల్లిపురం: జీవీఎంసీ33వ వార్డు పరిధి వెంకటేశ్వర మెట్టలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, పార్టీ పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

కమిషనర్‌పై ఆరోపణలు తగదు

దాబాగార్డెన్స్: జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుపై ఆరోపణలు తగదని బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్, ఏయూ పూర్వ విద్యార్థి పితాని ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనతికాలంలోనే విశాఖను సుందరీకరించడమే కాకుండా.. విశాఖ ఖ్యాతిని ఇనుమడింపజేశారన్నారు. జీ–20 సదస్సు, ఇన్వెస్టర్ల సమ్మిట్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన వంటి ఎన్నో కార్యక్రమాలు కమిషనర్ రాజాబాబూ నేతృత్వంలోనే జరిగాయన్న విషయాన్ని మరిచిపోకూడదన్నారు.

నిస్వార్థ సేవకునికి నిండైన నివాళి

- పలు వార్డుల్లో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి



పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి తదితరులు



నివాళులర్పిస్తున్న జేవీ సత్యనారాయణమూర్తి



పూలేకు నివాళులర్పిస్తున్న మన్యాల శ్రీనివాస్ తదితరులు

దాబాగార్డెన్స్: మహాత్మా జ్యోతిరావుపూలే 196వ జయంతి నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో నిర్వహించారు. గ్రీన్‌పార్క్ హోటల్ సమీపాన గల పూలే విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటేశ్వరరావు, గంగాధర్, రామ్‌కుమార్, కొయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్, 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

సంఘ సంస్కర్త..

పూలే గొప్ప సంఘ సంస్కర్త అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బీసీ సంఘం నాయకుడు తోట వాసుదేవరావు పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంప గోవిందరాజు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అణగారిన వర్గాలకు బాసటగా.. అగ్రకులాల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో గుత్తుల శ్రీనివాసరావు, వెంకట్రావు, గంగాధర్, వజ్జిపర్తి శ్రీనివాసరావు, లక్కరాజు రామారావు తదితరులు పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో..

వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొంప గోవిందరాజు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, బీసీ సంఘం నాయకుడు తోట వాసుదేవరావు, అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాస్, కస్తూరి వెంకట్రావు, బమ్మిడి గంగాధర్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఆ పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జి నేతృత్వంలో పలు వార్డుల అధ్యక్షులు పాల్గొని నివాళులర్పించారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

జిల్లా పరిషత్‌లో..

మహారాణిపేట : సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన ధీశాలి, రచయిత మహాత్మా జ్యోతిరావుపూలే అని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో పూలే జయంతిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాద్, సెట్విస్ సీఈవో సాంబిరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

అల్లిపురం: మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని 33వ వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ అన్నారు. పూలే 196వ జయంతి సందర్భంగా మంగళవారం వార్డులో బంగారుమెట్ట కమ్యూనిటీ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, వార్డు మహిళా అధ్యక్షురాలు యల్లంకి చిన్నమ్ములు, నగర కార్యదర్శి మేడం నారాయణరెడ్డి, ఆడారి వెంకట మహేష్, నీలాపు అయ్యప్పరెడ్డి, కణితి బ్రహ్మం, కొడమంచిలి శివ, నూకరాజు, గుణ తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు జీవీఎంసీ 35వ వార్డులో విల్లూరి భాస్కరరావు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వార్డు కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీల కోసం పూలే ఎన్నో సంస్కరణలు చేసి వారి అభ్యున్నతికి పాడుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ విల్లూరి

17న సెయింట్ జోసెఫ్‌లో జాతీయ సెమినార్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సిస్టర్ షైజీ

కంచరపాలెం: జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 'యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ సంస్కృతుల పాత్ర'అనే అంశంపై తెలుగు, హిందీ, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో సెమినార్ నిర్వహించనున్నారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ ఈ విషయం తెలిపారు. సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కన్వీనర్, ద్వితీయ భాషా విభాగాల అధ్యక్షులు డాక్టర్ పీకే జయలక్ష్మి మాట్లాడుతూ ఈ సెమినార్ తమకెంతో ప్రతిష్ఠాత్మకం అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9246362689, 7981032141 నంబర్లలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో–కన్వీనర్లు డాక్టర్ సుధ, డాక్టర్ నిర్మల, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ దీప్తి, డాక్టర్ గౌరీనాయుడు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



పేద మహిళలకు చీరలు అందజేస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్

దాబాగార్డెన్స్: రంజాన్ పండగను పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో మంగళవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ తోఫా పేరిట ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైతే అవకాశం ఉంటుందో వారు ప్రతి సంవత్సరం తమ సంపాదనలో రెండున్నర శాతం దానం చేయాలని, ఆ ధర్మం ప్రకారం ప్రతి రంజాన్ మాసంలో అన్ని ప్రాంతాల్లోని పేదలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సభ్యులు మక్సూద్ అహ్మద్, వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, బండారు గజపతి స్వామి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

16న లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వస్వామి కల్యాణం

సీతంపేట: ఈ నెల16వ తేదీ సాయంత్రం 6 గంటలకు అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో శ్రీలక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 17వ వార్షిక కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా 16 ఉదయం 6 గంటలకు శ్రీవారికి స్నపన తిరుమంజనం, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, 10 గంటలకు విష్వక్సేన పూజ, రక్షా సూత్రబంధన జరుగుతుందన్నారు.

ఉద్యోగ సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



జేఎం నాయుడు



జీటీవీ సుదర్శన్

దాబాగార్డెన్స్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య విశాఖ జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షుడిగా జేఎం నాయుడు (ఏపీపీటీడీ), ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ ప్రధాన కార్యదర్శిగా జీటీవీ సుదర్శన్ పట్నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలో జరిగిన 70 అనుబంధ సంఘాల ఏపీజీఈఎఫ్ సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్న జిల్లా కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. నూతన కమిటీలో కన్వీనర్‌గా ప్రొఫెసర్ పుల్లారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా నీలాపు శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, ఉమామహేశ్వరరావు, కార్యదర్శులుగా విష్ణుమూర్తి, భార్గవ్, వి. శ్రీను, హెన్నా, కోశాధికారిగా చిరంజీవి, ప్రచార కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, అప్పలనాయుడు, కేఎల్ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా రాష్ట్ర నాయకుడు పోలాకి శ్రీనివాసరావు, కన్వీనర్‌గా ఖాదర్‌బాబా వ్యవహరించారు.